తెలియదు కాని, ఇంకొద్ది ఆలస్యంగా వ్రాసుంటే నేను నిజంగానే పిచ్చివాడ్ని అయ్యేవాడ్ని.

ప్రియా! ఎడారిలో ఎంత ఎండకాసినా ఫర్వాలేదు కాని, కాస్త వర్షంవచ్చి కొన్ని చినుకులు పడ్డాక తిరిగి ఎండ భరించడం ఎంత కష్టమో నీకు తెలియంది కాదు. నీవు ప్రేమతో, ఆప్యాయతని కురిపిస్తూ వ్రాసిన ఆ లేఖ అందింది. నీ స్నేహామృత హృదయానికి నా మనస్సు హాయిగా స్పందించింది. అందుకే నాలో పొంగిపొర్లుతున్న భావాలన్నింటినీ మనసులోనే నొక్కి పట్టుకుని నాకు చేతనైన భాషల్లో కొద్ది గా వ్రాస్తున్నాను. ప్రియా! ఆదరణ, ఆప్యాయత, మమకారం, తీయని బంధాలు లోపించిన నా యీ మోడు వారిన జీవితంలోకి నవవసంతంలా నిచ్చేసావు. ప్రేమంటే తెలియని వాడి చేత ప్రేమామృతాన్ని త్రాగించావు. అనురాగ శిఖరాలను స్నేహానంద హృదయమంతో చూపించి, ప్రేమ తరంగాలలో ఓలలాడించావు. అలాంటి నీవు లేకుండా నేను ఎలా వుండగలను. అందుకే ఎప్పుడెప్పుడు రెక్కలు కట్టుకుని నీ సమక్షంలో వాలిపోదామా అనిపిస్తోంది.

గుండె గోదారై, హృదయం కావేరై, సముద్రాన్ని కంటి చివర చుక్కగా మిగుల్చుకుని ఈ లేఖని వ్రాస్తున్నానని మాత్రం మరిచిపోవని ఆశిస్తూ.....

— నీ లేఖకై ఎదురు చూస్తూ
నీ
వెంకటేశ్వరరావు, ఉక్కునగరం.

## నీ మనసైన

నీయాతి ప్రియమైన శైలజా,

నిన్ను నేను మొదటిసారి చూసినప్పుడే నీయొక్క అపురూపమైన ప్రతిరూపాన్ని నా హృదయంలో భద్రంగా పదిల పర్చుకొన్నాను. నీ గురించి రోజూ ఎన్నో కలలు కంటున్నాను. నీవు రోజూ రాత్రి నా కలలోకి వచ్చి నా బుగ్గలపై, అధరాలపై ఇంకా ఎక్కడెక్కడో ముద్దుల వర్షం కురిపిస్తున్నావు. అప్పుడు నాకు ఏమనిపిస్తుందో తెలుసా.ఆనందడోలికల్లో ఊగిపోతున్నట్టనిపిస్తున్నది. ప్రియా! రోజూ నీ ఒడిలో పడుకొని హాయిగా నిద్రపోవాలనిపిస్తుంది. ప్రియతమా నిన్ను నేను తప్పకుండా పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. కాని నీవు ఈనా కోరికను మన్నిస్తావో లేదో తెలియదు. నీవు నాకు ఆ విషయం గురించి ఒక లేఖ ద్వారా తెల్పుతావని కోరుకుంటూ...

ఇట్లు
నీ
మనసైన శ్రీనివాస్.

# బిజినెస్ సీక్రెట్

ఏ ముహూర్తాన ప్రాక్టీసు ప్రారంభించాడో కాని పాపం పాపారావ్ హాస్పిటల్‌కి పేషెంట్‌లు రావడమే కరువైంది.

ప్రాక్టీసు మొదలెట్టి ఆర్నెల్లయినా రోగుల సంఖ్య ఏమాత్రం పెరగలేదు.

"హాస్పిటల్‌కి మంచిపేరు పెడితే అప్పుడన్నా నీ అదృష్టం బావుంటుందేమో!" అని ఒక మిత్రుడు సలహా యిచ్చాడు.

ఒక మంచి ముహూర్తాన ఆ హాస్పిటల్‌కి "శ్రీరామ్ నర్సింగ్‌హోమ్" అని పేరు పెట్టారు.

అయినా పేషెంట్ల సంఖ్య ఏమాత్రం పెరగలేదు. ఇప్పుడొస్తున్న వాళ్ళ సంఖ్య ఎయిడ్స్ వచ్చిన రోగుల సంఖ్యలా వుంది.

ఇది అతనికి ఒక పెద్ద సమస్యగా అయిపోయింది. ఏం చేయాలో తోచక సతమతమవుతున్న సమయంలో గుర్తొచ్చింది.

నగరంలో

బాగ పేరొందిన "గోల్డెన్ జూబ్లీ నర్సింగ్ హోం". గోల్డెన జూబ్లీ నర్సింగ్‌హోంని కట్టించిన డాక్టర్ నారాయణరావ్, పాపారావ్ మంచి ఫ్రెండ్స్. ప్రతీరోజు ఆ నర్సింగ్‌హోంకి కొన్ని వందల మంది పేషెంట్లు వస్తుంటారు. అంత పేరుపొందింది.

నారాయణరావ్‌ని కలుసుకుంటే ఏదైనా ఉపాయం చెప్పొచ్చునని అనుకున్నాడు.

ఒక రోజు అతన్ని కలుసుకుని తన నర్సింగ్ హోం గురించి చెప్పాడు పాపారావ్.

అందుకు నారాయణరావ్ నవ్వి...

"ఈ రోజుల్లో పబ్లిసిటీ లేని వ్యాపారం వ్యాపారం కానేకాదు. ప్రతీ దానికి ఈరోజుల్లో పబ్లిసిటీ వుంటేనే అది గట్టెక్కుతుంది. అయినా మిత్రుడవని చెబుతున్నాను. దీని రహస్యం! దీని జాగ్రత్తగా విని ఆచరణలో పెట్టు".

పాపారావు ఆసక్తిగా వినడం ప్రారంభించాడు.

"ముందుగా నీ నర్సింగ్‌హోంలో మీ యింట్లో వాళ్ళని వుంచు ఆ తర్వాత నలుగురయిదుగురు అందమైన ఆడపిల్లలను నర్సులుగా అపాయింట్ చేయ్. మీ బంధువులెవరైనా వుంటే రోజూ నీ నర్సింగ్‌హోంకి వస్తూ పోతుండమను. వీళ్ళంతా ఎందుకంటావా? దారిన పోయేవాళ్ళకి "ఇక్కడకు పేషెంట్లు బాగా వస్తారే!" అనే భ్రమ కలిగించడానికి. ఆ తర్వాత నీ బిజినెస్‌కిక తిరుగుండదు."

నారాయణరావ్ చెప్పినట్లు చేశాడు పాపారావు అక్షరాలా.

సంవత్సరం తర్వాత.

శ్రీరాం నర్సింగ్‌హోం మంచి పాపులర్ అవ్వడమే కాకుండా నగరంలో మంచి పేరుపొందింది. బిజీ అయిపోయాడు పాపారావ్. మిత్రుడికి తీరిక దొరికినప్పుడల్లా కృతజ్ఞతలు చెబుతుంటాడు నీ మేలు ఈ జన్మలో మరువలేనని.

— భీశెట్టి శ్రీనివాసరావు

